# వనమా గెలుపుని ఏ శక్తి ఆపలేదు

- ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా భారీ ర్యాలీ
- ఇన్చార్జిగా వద్దిరాజు రవిచంద్ర రావడం టిఆర్ఎస్ గెలుపు నల్లేరు మీద నడకే
- అభివృద్ధిని కాంక్షించే వనమాను గెలిపించుకుందాం
- కొత్తగూడెం గడ్డపై గులాబీ జెండా ఎగురవేసి కేసిఆర్‌కు కానుకగా ఇద్దాం
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి



శ్యామ్ సెప్టెంబర్ 3( కెరటం ప్రతినిధి)

ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా సుజాతనగర్ నుండి పాల్వంచ వరకు చేపట్టిన భారీ ర్యాలీ వనమా గెలుపునకు సంకేతమని, వనమా గెలుపును ఔ శక్తీ ఆపలేదని, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జిగా వద్దిరాజు రవిచంద్ర రావడం బీఆర్ఎస్ గెలుపు నల్లేరు మీద నడకేనని, అభివృద్ధిని కాంక్షించే వనమాను గెలిపించుకుందామని, కొత్తగూడెం గడ్డపై గులాబీ జెండా ఎగురవేసి కేసిఆర్‌కు కానుకగా ఇద్దామని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సుజాతనగర్ మండలం నాయకులగూడెం నుండి వేపులగడ్డ, విద్యానగర్ కాలనీ, పోస్ట్ ఆఫీస్, బస్టాండ్, సూపర్ బజార్, గణేష్ టెంపుల్, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మీదుగా పెద్దమ్మ గుడి వరకు 500 కార్లతో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి సభ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. పిలిస్తే పలికే ఎమ్మెల్యే వెంకటేశ్వరరావునే తిరిగి ఎన్నుకోవాలని, అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు ఉన్న వనమా ఘన విజయం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే సంక్షేమ పథకాలని, ప్రతి గడపకూ బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఎన్నికల ఇన్‌చార్జిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ గల్లీని అడిగినా.. ఏ అభివృద్ధి పనిని అడిగినా ఎమ్మెల్యే వనమా పేరే చెప్తాయని, అరచేతితో పెట్టిన దానిని జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సూచనలు సలహాలు పాటిస్తూ.. కొత్తగూడెం నియోజకవర్గ శాసనభ్యులుగా మరో మారు ఎమ్మెల్యే వనమాను గెలిపించుకుని సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని తెలిపారు. భారీ మెజార్టీతో ఎమ్మెల్యే వనమాను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్నూరుకాపు ప్రముఖులు పారా నాగేశ్వరరావు, సర్ధార్ పుటం పురుషోత్తం రావు, వాసుదేవుల వెంకటనర్సయ్య, ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసారావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతురావు, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, లక్ష్మిదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనా, కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, ఎంపీటీసీలు కొల్లు పద్మ, భూక్యా స్వాతి, రామ్మూర్తి, సుజాతనగర్, పాల్వంచ, కొత్తగూడెం పట్టణాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










## ఎమ్మెల్యే వనమా విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ

### పాల్గొన్న ఎంసీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ

శామ్, సెప్టెంబర్04(కెరటం ప్రతినిధి)



కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సుజాతనగర్ మండలం నాయకులగూడెం నుండి వేపులగడ్డ, విద్యానగర్ కాలనీ, పోస్ట్ ఆఫీస్, బస్టాండ్, సూపర్ బజార్, గణేష్ టెంపుల్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మీదుగా పెద్దమ్మ గుడి వరకు 500 కార్లతో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో ఎంసీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటీసి కొల్లు పద్మ, ఎంసీటీసీల సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా స్వాతి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్రని, ఘనంగా శాలువాలతో సత్కరించి పూల బొకేలిచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ వట్టికొండ సాంబశివరావు, ఉర్దూ ఘర్ చైర్మన్ అన్వర్ పాషా, మహేష్ ,చిన్న,ఇక్బాల్ ఎంపీటీసీలు తరాల రామూర్తి, బాబురావు, మానస, గణేష్, శకుంతల, వాణిరెడ్డి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.